

నూతన సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా

రాష్ట్రపతి ఆమోదముద్ర

11న బాధ్యతల స్వీకరణ

› 11

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 25.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 140 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

శుక్రవారం, సూర్యోదయం: 6-12, సూర్యాస్తమయం: 5-48. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: నవమి రాత్రి 3-23 వరకు. నక్షత్రం ఉదయం 7-40 వరకు, తదుపరి ఆశ్లేష. వర్జ్యం: రాత్రి 9-35 నుంచి రాత్రి 11-20 వరకు. రాహుకాలం: ఉదయం 10-33 నుంచి ఉదయం 11-59 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-31 నుంచి ఉదయం 9-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-23 నుంచి పగలు 1-09 వరకు. అమృతకాలం: లేదు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# 'హైడ్రా'బాద్ @ హండ్రెడ్ డేస్

**హైడ్రా ధ్వంసరచనకు రేపటితో 100 రోజులు**

- 60 ఏండ్లుగా నిద్ర.. ఇప్పుడు పరిరక్షణ 'హైడ్రా'మా
- కూల్చివేతలతో ఉలిక్కిపడిన మెట్రోపాలిటన్ సిటీ
- 100 రోజుల్లో 23 చోట్ల 262 నిర్మాణాలు నేలమట్టం
- ఒకట్రెండు తప్ప అన్నీ పేద, మధ్యతరగతికి చెందినవే
- బస్తీలపై ఉరిమి.. పెద్దల అక్రమాలపై గర్జించని బుల్డోజర్లు




**'దేవుడా... చెరువు చేపలతో నిండినట్లు ఈ నగరం జనంతో నిండాలి' అంటూ హైదరాబాద్ నగరానికి శంకుస్థాపన సందర్భంగా కులీ కుతుబ్‌షా చేసిన ప్రార్థన ఫలించింది. హైదరాబాద్ మహానగరమైంది. మినీ భారతంగా మారింది. ప్రతి ఒక్కరినీ అక్కున చేర్చుకుంది. నీడనిచ్చింది! కడుపు నింపింది!! కానీ శతాబ్దాల ఖ్యాతి వందరోజుల్లో తలకిందులైంది. హైడ్రా మొదలైంది. బుల్డోజర్లు ఇండ్లు కూలుస్తుంటే సామాన్యులెందరికో హైదరాబాద్ ఇప్పుడో అభద్ర నగరిగా మారింది.**

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): నాలుగు శతాబ్దాల హైదరాబాద్ నగరంలో రాత్రికి రాత్రి కుటుంబాలు వీధినపడటం అనేది చరిత్రలో ఇదే తొలిసారి. అందుకు కారణం.. హైడ్రా! హైదరాబాద్ విపత్తుల స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ సంస్థ (హైడ్రా) పేరుతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సంస్థ సృష్టించిన విధ్వంసంతో ఇప్పటికీ సగటు నగరవాసికి కంటిమీద కునుకు కరువైంది. ఆరు దశాబ్దాల కాంగ్రెస్ (సింహభాగం), టీడీపీ పాలనలో నగరంలోని చెరువుల గొంతు నులిమి... ఇప్పుడు చెరువుల పరిరక్షణ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం సాగించిన హైడ్రామాకు వంద రోజులు నిండాయి. హైడ్రాను ఏర్పాటు చేస్తూ రేవంత్ సర్కారు ఈ ఏడాది జూలై 19న › 2వ పేజీలో

## మెయిన్‌హార్ట్‌కు క్షమాపణలు చెప్పేదే లేదు

లీగల్ నోటీసులకు బీఆర్ఎస్ లీగల్ టీమ్ సమాధానం › 7






## సియోల్‌లో సీన్ రివర్స్

**దక్షిణ కొరియా పర్యటన ఫెయిల్**

- మూసీ పునరుజ్జీవం కోసమంటూ 20 మందితో యాత్ర
- చుంగ్ గై వాగు, హాన్ నదులు మూసీకి సరిపోలవని నిర్ధారణ
- మూసీకి అన్వయించబోమని వెల్లడించిన మంత్రి పొంగులేటి
- కోట్లు ఖర్చు చేసి ఎందుకెళ్లారంటూ తెలంగాణవాదుల ఫైర్
- కొరియా నదిలో తెలంగాణ సొత్తు కలిపారు: నెటిజన్ల మండిపాటు
- విమర్శల నుంచి తప్పించుకొనేందుకే పొంగులేటి 'బాంబు' ప్రకటన

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): 'గాలి వానలో.. వాన నీటిలో పడవ ప్రయాణం..' అన్నట్టు మారింది సియోల్‌కు వెళ్లిన మంత్రుల బృందం పర్యటన. ఏం చేస్తున్నామో.. ఏం చూస్తున్నామో.. ఎటు పోతున్నామో ఎవ్వరికీ అర్థంకాని పరిస్థితి. 'దెబ్బ మీద దెబ్బ' అంటారు కదా. సరిగ్గా అలాగే.. దక్షిణ కొరియా రాజధాని సియోల్ పర్యటనలో ఏ ప్రాంతాన్ని సందర్శించినా బృందానికి షాక్‌ల మీద షాక్‌లు తగిలాయి. మొత్తంగా చెప్పాలంటే 20 మందితో కూడిన ఈ బృందం మూడు రోజుల సియోల్ పర్యటన అట్టర్‌ఫ్లాప్‌గా మిగిలింది. వెరసి మూసీ నెపంతో రూ. కోట్ల ప్రజాధనాన్ని మంత్రులు కొరియా నదుల్లో కలిపారంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. పేదలను కొట్టి ఆ భూములను పెద్దలకు అప్పగించేందుకే 'మూసీ ప్రాజెక్టు'ను రేవంత్ ప్రభుత్వం తెరమీదకు తీసుకొచ్చిందన్న విమర్శలు వ్యక్తమవుతున్న వేళ ప్రభుత్వం › 2వ పేజీలో

## రెండో దఫా కూల్చివేతలు సాధ్యం కావు!

- డబుల్ ఇండ్లలో సమస్యలు పరిష్కరించాల్సిందే
- మూసీ బాధితులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు
- ప్రభుత్వానికి అధికారుల నివేదిక › 2

## పేదల భూములపై కాంగ్రెస్ కుట్ర

- నిషేధిత జాబితా పెట్టి సర్వత్రా గందరగోళం › 2
- రియల్ ఎస్టేట్‌ను నిర్వీర్యం చేసేలా సర్కారు విధానాలు
- హైడ్రా, మూసీతో ఇప్పటికీ గగ్గోలు పెడుతున్న జనాలు





